శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## ట్రెజరరీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా అధికారి



**ఉదయగిరి జులై 19 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని సబ్ ట్రెజరరీ కార్యాలయాన్ని జిల్లా డిప్యూటీ డైరక్టర్ ,ఖాజానాధికారి డి . గంగాద్రిఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఉదయగిరి సబ్ ట్రెజరరీ కార్యాలయం పరిధిలో ఇకెవైసి పెండింగ్‌లో ఉందని వెంటనే పూర్తి చేయాలని సిబ్బందికి ఆదేశించినట్లు తెలిపారు.సబ్‌ట్రెజరరీ కార్యాలయంలో సిబ్బంది యొక్క సమయపాలన మీద కూడా ఫిర్యాదులు ఉన్నాయని సిబ్బంది సరైన సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు.నూతనంగా నేర్మిసు_న్న ట్రెజరరీ కార్యలయాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచనలు చేసినట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో ట్రెజరరీ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## మున్సిపల్ అనుమతితోనే పట్టణంలో ఫ్లెక్సలు ఏర్పాటు చేయాలి

**కావలి, జులై 19 ప్రభాతవార్త** కావలి పట్టణ జాతీయ రహదారికి ఇరువైపుల, డివైడర్ల మధ్య ఫ్లెక్స్‌లను ఏర్పాటు చేయాలంటే విధిగా మున్సిపాల్టీ అనుమతి పొందాలని కావలి మున్సిపల్ కమిషనర్ కిరణ్ ఆదేశాలు జారీ చేశారు. బుధవారం ఆయన ఈ విషయం తెలిపారు. అనుమతి లేకుండా ఫ్లెక్స్‌లు ఏర్పాటు చేస్తే తగిన చర్యలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరికలు చేశారు. రానున్న తుఫాన్ హెచ్చరికల దృష్ట్యా ప్రస్తుతం పట్టణంలో వున్న ఫ్లెక్స్‌లు అన్నింటిని తొలగించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ కిరణ్ తెలిపారు.

## రైతులకు,ప్రజలకు నాణ్యమైన విద్యుత్

**పొదలకూరు జులై 19 ప్రభాతవార్త** తమ ప్రభు త్వం హయాంలో రైతులకు,ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నట్లు వ్యవ సాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. పొదలకూరులో 95 లక్షలతో విద్యుత్ కార్యాలయం భవన సముదాయ నిర్మాణానికి శంకుస్దాపన చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతు వైసిపి ప్రభుత్వం హయాంలో విరివిగా సబ్‌స్టేషన్లు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.రైతులకు పగటిపూట 9 గంటలు విద్యుత్‌ను అందిస్తున్నామని అన్నారు. వేల కోట్ల రూపాయాలు సబ్సిడి అందిస్తు న్నత ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని ఆయన ప్రశంసించారు. ముఖ్యమంత్రి జ గన్‌మోహన్‌రెడ్డి ఏది చేసిన ఒ అద్భుతమని ఆయన అభివర్ణించారు. జగన న్న సురక్ష కార్యక్రమానికి కూడా విశేష స్పందన లభించిందని అన్నారు. ఈకా ర్యక్రమంలో వైసిపి నా యకులు, విద్యుత్‌శాఖ అధికారులు పాల్గొన్నారు.



## డ్రైను కాలువల్లో వ్యర్ధాలు వేస్తే జరిమానాలు విధించండి



**నెల్లూరు కార్పొరేషన్, జులై 19, ప్రభాతవార్త** నెల్లూరు నగర పాలక సంస్థ నిర్వహిస్తున్న పారిశుద్య నిర్వ హణ ప్రజలంతా బాధ్యతగా సహకరించేలా పర్యవేక్షించి, మెరుగునీటి డ్రైను కాలువల్లో వ్యర్ధాలు వేస్తున్న వారికి జరిమానాలు విధించాలని కమీషనర్ వికాస్ మర్మత్ సచివాలయ కార్యదర్శులను ఆదేశించారు. పారిశుద్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 7వ డివిజన్ స్టోన్ హౌస్ పేట పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న చెత్త సేకరణ పనులను నగర పాలక సంస్థ కమీషనర్ బుధవారం ఉదయం 6.30 గంటలకు పర్యవేక్షించారు. డ్రైను కాలువల్లో క్రమం తప్పకుండా పూడిక తీత పనులను చేపట్టాలని, సిల్టు వ్యర్ధాలను ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు. వీధుల్లోని లిఫ్టుపాయింట్ల వద్ద నుంచి చెత్తను సేకరిం చవద్దని, ఖచ్చితంగా డోర్ టు డోర్ చెత్త సేకరణ మాత్రమే జరిగేలా పర్యవేక్షించాలని శానిటేషన్ కార్యద ర్శులను ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో పూడిక తీత పనుల నిర్వహణకు అదనంగా పారిశుద్య సిబ్బందిని నియమించి గ్యాంగ్ వర్క్ ద్వారా పనులను పూర్తి చేయాలని చెప్పారు. స్థానిక దుకాణాల నిర్వ హకులతో కమీషనర్ ప్రత్యక్షంగా మాట్లాడుతూ వ్యర్ధాలను రోడ్ల మీద, కాలువల్లో వేయరాదని, ప్రతి దుకాణం బయట తడి, పొడి చెత్త సేకరణకు విధిగా డస్ట్‌బిన్‌లను తప్పనిసరిగా ఉంచాలని సూచించారు. డస్ట్‌బిన్‌లను ప్రజలకు కనిపించేలా షాపుల ప్రాంగణాల్లో ఉంచి, అవసరమైన వారు తప్పనిసరిగా వినియోగించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. షాపుల పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటే షాపు నిర్వాహకునికి జరిమానా విధిస్తామని కమీషనర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మాల్యాద్రి, నగర పాలక సంస్థ ఆరోగ్యశాఖాధికారి శానిటేషన్ సూపర్‌వైజర్లు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయం శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రామాయపట్నం పోర్టు నిర్వాసితులకు వేగవంతంగా పునరావాస కార్యక్రమాలు



**కందుకూరు,జులై19,ప్రభాతవార్త** రామాయపట్నం పోర్టు నిర్వాసితులకు పునరావాస కార్యక్రమాలు,భూ సేకరణ పై పోర్టు,రెవెన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ అన్నారు.రామాయపట్నం పోర్టు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డితో కలిసి పోర్టు,ఏపీఎంబి,రెవెన్యూ అధికారులతో కలెక్టర్ బుధవారం సమీక్షించారు.ముందుగా పోర్టు నిర్మాణానికి సంబంధించిన అంశాలను పోర్టు అదికారులు కలెక్టర్‌కు వివరించారు.ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పోర్టు నిర్మాణం వల్ల నిర్వా సితులైన ఆవులవారిపాలెం,మొండిపాలెం, గ్రామా లలో ఆర్‌అండ్‌ఆర్ కార్యక్రమాలు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.మానవతా దృక్ప థంతో బాధ్యతతో పోర్టు అధికారులు ఆ గ్రామాలలో అవసరమైన సిసిరోడ్లు,త్రాగు నీరు,పాట శాల, అంగన్వాడీ,తదితర మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు.కంపెనీ ఉన్నత అధికారులతో మా ట్లాడి పనులు ఎప్పుడు ప్రారంభించేది,పూర్తి చేసేది అనే ప్రణాళిక తయారు చేసి గురువారం సా యంత్రం నివేదిక ఇవ్వాలని కలెక్టర్ పోర్టు అధికా రులను ఆదేశించారు.కర్లపాలెం ఆర్‌అండ్‌ఆర్ అంశా లను కూడా సమావేశంలో చర్చించారు.పాఠశాలలు ప్రారంభించి రెండు నెలలు అయినందువల్ల పిల్లలకు చదువులకు ఇబ్బంది అవుతున్నందువల్ల స్కూల్ ఏర్పాట్లు చేయాలన్నారు.నిర్వాసితులకు పునరావాస కార్యక్రమాలను రూ.13.5కోట్లతో చేపడుతున్నామని ప్రతాప్‌రెడ్డి కలెక్టర్‌కు వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి మాట్లాడుతూ వేగంగా మౌళిక వసతులు కల్పించి నిర్వాసితులకు మేలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.పోర్టు పనులు చాలా వేగంగా జరుగుతున్నాయని,సీఎం జగన్మోహన్‌రెడ్డి భూమిపూజ చేసి సంవత్సర కాలం అయ్యిందని,పనులు చాలా వేగంగా జరుగుతు న్నాయని,జిల్లా కలెక్టర్ స్వీయ పర్యవేక్షణలో ము ఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేతులమీదుగా దీన్ని ప్రారంభిస్తామని ఎమ్మెల్యే మానుగుంట మహీధ ర్‌రెడ్డి చెప్పారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్,సబ్‌కలెక్టర్ శోభిక,పోర్ట్ ఎండి ప్రతా ప్‌రెడ్డి,వైస్ చైర్మన్ నాగార్జున,జగరల్ మేనేజర్ భీముడు,వెంకటేశ్వర్‌రెడ్డి,పద్మావతి పలువురు పోర్టు అధికారులు పాల్గొన్నారు.

## వీడని హత్య మిస్టరి



**మనుబోలు,జులై19,ప్రభాతవార్తః** మండలం లోని చెర్లోపల్లికి చెందిన పెయింటర్ రవి హత్యమిస్టరి చిక్కుముడి వీడలేదు.ఈనెల 15వతేదీ శనివారం బండేపల్లి బ్రాంచ్‌కాలువ లో చెర్లోపల్లికి చెందిన చీపురు రవి హత్య చేయడబిన సంగతి తెలిసిందే సంఘటనా స్తలానికి ఆరోజే సి.ఐ సంగమేశ్వరరావు,ఎస్.ఐ ఆజయ్‌కుమార్ వెళ్ళి పరిశీలించి మృతదేహాన్ని పోస్ట్ మార్టమ్‌కు తరలించారు. హత్యకావించ బడిన రవిని అక్రమ సంబందంవల్లనే చంపారని సమాచా రం, కుడితిపల్లి గ్రామానికి చెందిన ఒమహిళతో రవికి అక్రమసంబంధం వుందని గత పదేళ్ళగా వీరు సహజీవనం చేస్తున్నట్లు సమాచారం.ఈక్రమంలో రవి తరచు ఆమెను వేధించడం కొట్టడం అతనిబారినుంచి కాపాడాలని పోలీసులకు కూడా ఆమహిళ ఫిర్యాదుచేసిందని చెబుతున్నారు.ఈప్రయత్నంలో అతని వేధింపులు తట్టుకోలేక ఆమహిళ తన కొడుకుతో కలసి మరో కొంతమంది సాహాయంతో శుక్రవారం రాత్రి రాడ్‌తో తలపై కొట్టి కత్తితో పొడిచి,గొడ్డలితో నరికి హత్యచేసినట్లు పోలీసులకు సమాచారమందింది.అదేరోజు రాత్రి మృతుడు రవి మృతదేహాన్ని చాపలోచుట్టి మోటార్‌సైకిల్‌పైన తీసుకెళ్ళి మండేపల్లి బ్రాంచ్ కెనాల్‌లో పడవేసినట్లు తెలుస్తుంది.ఇప్పటికే పోలీసులు హత్యచేసినతల్లి,కొడుకులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు చెబుతున్నారు.దీనికి సంబందించిన పూర్తి ఆదారాలు సేకరించిన తర్వాత హత్య ఎందుకు చేశారో,హంతకులు ఎవరు అన్న వివరాలను మీడియాకి తెలిపేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

## విష్ణాలయం వీధిలో ఆగిన పోలీస్ వాహనాలు !



**కావలి,జులై 19 ప్రభాతవార్త** కావలి పట్టణ విష్ణాల యం వీధి (బంగారు వ్యాపారస్తుల వీధి)లోకి బు ధవారం మధ్యాహ్నం కావలి డిఎస్పీ వెంకట రమణ, పట్టణ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరావులు పోలీస్ సిబ్బందితో రావడంతో ఒక్కసారిగా బంగారు, కుదవ వ్యాపారస్తులు బెంబేలెత్తిపోయారు. ఏ దొంగను పట్టుకొచ్చి ఏ బంగారు, కుదవ షాపుల్లో ఈ పోలీసు లు రికవరీకి చర్యలు చేపడతారోనన్న భయాందో ళనకు గురయ్యారు. విష్ణాలయం వీధిలోని బంగారు వ్యాపారస్తుల సంఘం రాష్ట్ర నేత, కావలి సంఘం అధ్యక్షులు నల్లూరు రమేష్ బంగారు షాపులోకి కావలి డిఎస్పీ వెంకట రమణ వెళ్లారు. ఈలోగా ఈ వీధిలోని బంగారు, కుదవ వ్యాపారస్తులు ఎలాంటి రికవరీ పిడుగుపడుతుందోనన్న భయంతో అలెర్ట్ అయ్యారు. డిఎస్పీ వెంకట రమణ కావలి పట్టణంలో ఎవరెవరు యాసిడ్ వాడతారో, అమ్ముతారో అన్న వివరాలు కావాలని అడగడంతో వ్యాపారస్తులు ఊపిరిపీల్చుకున్నట్లయింది. బంగారా న్ని యాసిడ్‌తో కరగబెట్టే వారి వివరాల్ని డిఎస్పీ సేకరించారు. చట్టపరిధిలో బంగారు పనికి కావా ల్సిన యాసిడ్ కొనుగోలు చేయాలని, ఇక్కడి నుంచి ఎవరికి యాసిడ్ అమ్మకూడదని డిఎస్పీ బంగారు వ్యాపారి నల్లూరు రమేష్‌కు చెప్పారు.యాసిడ్ వాడ వారికి నోటీసులు జారీ చేశారు. బంగారం కరగబెట్టే వారిని డిఎస్పీ పిలిపించి మాట్లాడారు. కావలి పట్ట ణంలో బంగారు, కుదవ షాపుల వివరాలు ఇవ్వాల ని చెప్పారు. బంగారుపనివారల అధ్యక్షుడు నాగా చారితో కూడా డిఎస్పీ మాట్లాడారు. యాసిడ్ వాడే వారి వివరాల కోసం పోలీసులు వచ్చారన్న సమా చారం దావాలనంలా వ్యాపించడంతో బంగారు, కుదవ వ్యాపారస్తులు ఊపిరిపీల్చుకున్నారు.

## అవినీతి ఆరోపణలపై రాజ్యలక్ష్మిని విచారించిన ఆర్డీ

**నెల్లూరు జుల్ 19, ప్రభాతవార్త-వైద్యం** మాజీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ రాజ్యల క్ష్మితోపాటు, పలువురు ఉద్యోగులను బుధవారం గుంటూరు రీజినల్ డైరెక్టర్ డాక్టర్ యాస్మిన్ విచారణ జరిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కా ర్యాలయంలో డీఎంహెచ్‌ఓ ఛాంబర్‌లో జరిగిన ఈ విచారణలో పూర్వపు డీఎంహెచ్‌ఓతోపాటు గతంలో పనిచేసిన సూపరింటెండెంట్ మురళి, సీనియర్ అసిస్టెంట్ రసూల్, భూమా శ్రీనివా సులు, డిప్యూటీ డెమో శ్రీనివాసులు, తదిత రులను ఆర్డీ విచారించారు. 2019 నుంచి 20 21 వరకు కరోనా సమయంలో విడుదల చేసిన నిధులపై విచారణ జరిపారు. దీంతోపాటు అ లాగే కాంట్రాక్టు ఎంపీహెచ్‌వోల నియామకా ల్లోనూ, ఉద్యోగుల డిప్యూటేషన్‌లలోనూ జరిగిన నియామకాలపై కూడా ఈ విచారణ కొనసాగింది. అలాగే వైద్య ఉద్యోగుల బదిలీలతోపాటు ఆసుపత్రి రిజిస్ట్రేషన్‌లో కూడా అవినీతికి పాల్పడినట్లు ఎలాంటి విచారణ చేయకుండా ఆసుపత్రులకు అనుమతులు జారీ చేసినట్లు వచ్చిన ఆరోపణలపై కూడా విచారణ జరిపింది. నెల్లూరు నగరానికి చెందిన దుర్గారావు అనే వ్యక్తి 8నెలల క్రితం పూర్వపు డీఎంహెచ్‌ఓతో జిల్లా బాధ్యతలు చేపట్టిన సమయంలో కరోనా నిధులు, ఉద్యోగుల నియామకాలు, బదిలీలు, డిప్యూటేషన్‌లలో అవినీతి జరిగినట్లు ఆరోపిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఫిర్యాదు చేయడంతో ఈ విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీ డాక్టర్ యాస్మిన్ విలేఖరులతో మాట్లాడుతూ పూర్వపు డీఎంహెచ్‌ఓతోపాటు వైద్య అధికారులను విచారణ చేశామన్నారు. ఇంకా లోతుగా పరిశీలన జరిపి తర్వాతే వాస్తవాల నివేదికలను అధికారులకు అందచేస్తామని వివరించారు.



## మూర్తిశెట్టివారి వీధిలో మహిళపై దాడి చేసిన వ్యక్తిని కట్టేసిన స్థానికులు

**కావలి, జులై 19 ప్రభాతవార్త** కావలి మూర్తిశెట్టి వారి వీధిలో మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఓ ఇంటి తలుపు తట్టారు. ఆ ఇంటి మహిళ తలుపు తీయడంతో ఈ వ్యక్తి దాడి చేశాడు. ఆమె కేకలకు చుట్టుపక్కల వారంతా వచ్చి గుర్తు తెలియని వ్యక్తిని స్తంభానికి కట్టేసి చితకబాది పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి ఆ వ్యక్తిని పట్టుకెళ్లారు. ఒరిస్సా రాష్ట్రానికి చెందిన మతిస్థిమితం లేని వ్యక్తిగా గుర్తించి ఒరిస్సాకు పంపినట్లు పోలీసులు తెలిపారు. మహిళపై దాడి సంఘటన పట్టణంలో తీవ్ర చర్చనీయాంశమైంది. మహిళలు భయకంపితులవుతున్నారు.

## మున్సిపల్ ప్రభుత్వ పాఠశాలలో కుమారుడిని చేర్చిన కమిషనర్



**కావలి, జులై 19 ప్రభాతవార్త** కావలి మున్సిపల్ కమి షనర్ కిరణ్ తన కుమారుడుని స్థానిక రామమూ ర్తిపే టలోని మున్సిపల్ పాఠశాలలో 2వ తరగతిలో చేర్చా రు. బుధవారం ఆయనే స్వయంగా తన కుమారుడిని తీసుకొని మున్సిపల్ ప్రభుత్వ పాఠశాలలోని 2వ తరగ తిలో చేర్చారు. ఈ విషయం తెలుసుకున్న పట్టణం లోని ప్రముఖులు, మేధావులు కమిషనర్ తీసుకున్న చర్యని అభినందించారు. పట్టణంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లోని అధికారులకు, సిబ్బందికి కమిషనర్ తీసుకున్న నిర్ణయం చెంపపెట్టుగా మారిందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

### జొన్నవాడ కామాక్షితాయి సన్నిధిలో

## వైభవంగా ప్రారంభం అయిన కోటికుంకుమార్చన మహా యజ్ఞం





**బుచ్చిరెడ్డిపాలెం జులై 19 ప్రభాతవార్త** పవిత్రపు ణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిలో బుధవారం నుండి కోటికుం కుమార్చన కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్దల నడుమ ప్రారంభించారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చరణ నడుమ ఈకార్యక్రమాన్ని ప్రారం భిం చారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పుట్టా సుబ్ర మణ్యంనాయుడు మాట్లాడుతు దాతల సహ కారంతో కోటి కుంకుమార్చన మహా యజ్ఞానాన్ని నిర్వహించడం జరిగిందని చెప్పారు. ఉదయం 6 గంటలకు గోపూజా కార్యక్రమంతో కోటి కుంకుమా ర్చన మహా యజ్ఞానాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈకార్యక్రమం 11 రోజులు పాటు జరుగు తుందని చెప్పారు.ఈకార్యక్రమం కంచికామకోటి పీఠాదిపతులు శ్రీశ్రీశ్రీ విజేయంద్రసరస్వతీ స్వామి ఆశీస్సులతో నిర్వహిస్తున్నామని తెలిపారు.కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సహ కారంతో కార్య క్రమాలన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాజ్యసభ్య సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సతీమణి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి గోపూజా కార్యక్రమంతో పూజ కార్యక్రమాలు ప్రారంభించారు. అలాగే చెన్నై నగరానికి చెందిన వల్లూరు రవీంద్రరెడ్డి,కామక్షమ్మ దంపతులు,పిడూరు శంకర్‌రెడ్డి, స్మిత దంపతులు, కొలాన్ రాజారెడ్డి, దంపతులు కూడా పూజా కార్యక్ర మంలో పాల్గొన్నారు.ఈదాతలందరు దేవస్దానానికి అనేక రకాలుగా సహాయసహాకారాలు అందించి వున్నారు.ఈ మద్యనే మహాకుంభాభిషేకం కూడా నిర్వహించడం జరిగిందని అన్నారు. పాలక మండలి సభ్యులు తిరువాయిపాటి నందకుమార్, గుమ్మా రఘురామయ్య, తిరుమూరు సుప్రజ, గుంటూరు కామేశ్వరీ, బట్టేపాటి విజయమ్మ,కాగొల్లు పద్మ, ముంగరశివకుమార్, ఎక్స్ అఫిషియా సభ్యులు శ్రీశైలం శశిశేఖర్ శర్మ కార్యక్రమాలను పర్య

## తాజా ఓటర్ల జాబితాల్ని పారదర్శకంగా తయారు చేద్దాం



**కావలి, జులై 19 ప్రభాతవార్త** రానున్న ఎన్నికలను పురస్కరించుకొని కావలి నియోజకవర్గంలో తాజా ఓటర్ల జాబితాని పారదర్శకంగా రూపొందించేందుకు వివిధ పార్టీల నేతలు సహకరించాలని కావలి ఆర్డీవో శీనానాయక్ తెలిపారు. కావలి ఆర్డీవో కార్యాలయంలో బుధవారం వివిధ రాజకీయ పార్టీల నేతలతో సమావేశాన్ని నిర్వహించారు. 18 సంవత్సరాలు నిండిన వారిని నూతన ఓటర్లుగా నమోదు చేయించా లన్నారు. ఓటర్ల సవరణ, తొలగింపు తదితర వాటిపై పారదర్శకంగా అందరు వ్యవహరించాలన్నారు. ప్రభుత్వం తరపున బిఎల్‌వోలు నూతన ఓటర్ల లిస్టు రూపొందిస్తారని వివిధ పార్టీల నేతలు సహకరించాలని ఆయన కోరారు. వైసిపి, కాంగ్రెస్, టిడిపి, జనసేన, తదితర పార్టీల నేతలు పాల్గొన్నారు.ఈ సమావేశంలో కావలి తహశీల్దార్ మాధవరెడ్డి, బిఎల్‌వోలు పాల్గొన్నారు.

## అభివృద్దే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం కృషి



సైదాపురం జులై 19 ప్రభాతవార్త రాష్ట్ర అభివృద్దే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమపథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని వెంకటగిరి నియోజకవర్గ భారతీయ జనతాపార్టీ కన్వీనర్ ఎస్ఎస్ఆర్ నాయకులు తెలిపారు.మండలకేంద్రమైన సైదాపురంలో ఉన్న బిజెపి పార్టీ కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక సంక్షేమపథకాలను అభివృద్ధి పనులను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరేలా కృషి చేస్తుందని తెలిపారు. ముఖ్యంగా దేగపూడి నుండి సైదాపురం రోడ్డు నిర్మాణానికి సిఆర్ఐఎఫ్ గ్రాంట్ ద్వారా 45 కోట్ల రూపాయాలు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని అన్నారు.ఈకార్యక్రమంలో మండల బిజెపి అద్యక్షులు ఎస్కె చాంద్‌ఖాసీం, మండల ఓబిసిమోర్చ అద్యక్షులు గురుబాబు,నాయకులు ధనేష్,గురు ప్రసాద్,విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ భీమా అందజేత



బుచ్చి జులై 19 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాలెం 18 వవార్డు మంగళపాళెంలో ఇటీవల మృతి చెందిన గంజం శ్రీనివాసులుభార్యగంజం అనూషాకు వైఎస్ఆర్ భీమా కింద తక్షణ సహాయం 10 వేల రూపాయాలు 18 వవార్డు కౌన్సిలర్ మోర్ల జయంతి అందజేశారు. ఆకుటుంబానికి ధైర్యం చెప్పారు.
ఈకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది,వాలింటరీలున్నారు.

## గ్రంధిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మాగుంట పార్వతమ్మ



కావలి, జులై 19 ప్రభాతవార్త కావలి మాజీ ఎమ్మెల్యే మాగుంట పార్వతమ్మ బుధవారం సాయంత్రం కావలి మాజీ మున్సిపల్ చైర్మన్ గ్రంధి యానాదిశెట్టి నివాసానికి వచ్చారు. గ్రంధి సతీమణి ఇటీవల మృతి చెందడంతో పరామర్శించేందుకు గ్రంధి నివాసానికి వెళ్లారు. గ్రంధి సతీమణి లక్ష్మికుమారి చిత్రపటానికి నివాళులర్పించారు. గ్రంధిని, ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ధైర్యంగా వుండాలని గ్రంధిని కోరారు. కొద్దిసేపు ఆయన నివాసంలో వున్నారు. గ్రంధితో ముచ్చటించారు. ఆమె వెంట కోడలు మమత, మాజీ మండలాధ్యక్షులు యం.వి.రామిరెడ్డి, కలవకూరి సుగుణకుమార్‌రెడ్డి తదితరులుపాల్గొన్నారు. గ్రంధి కుమార్తె మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్యతో పార్వతమ్మ, ఆమె కోడలు మమతలు మాట్లాడారు.

## క్రిమినల్స్ అందలం ఎక్కితే మహిళలకు రక్షణ ఎలా వుంటుంది




కావలి, జులై 19 ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో క్రిమినల్స్ అందలం ఎక్కితే మహిళలకు రక్షణ ఎలా వుంటుందని టిడిపి కావలి పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు ద్రోణాదుల వాసంతి దుయ్యబట్టారు. మహాశక్తితో టిడిపి విజయం తధ్యమని ఆమె తెలిపారు. బుధవారం టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశాలతో కావలిలో టిడిపి మహిళా శక్తి కార్యక్రమం నిర్వహించారు. స్థానిక రామమూర్తిపేటలోని షిర్డీ సాయిబాబా మందిరంలో టిడిపి మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ర్యాలీగా కావలి పట్టణ ట్రంకురోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. మహిళలపై జరుగుతున్న అన్యాయాలకు వైసిపి ప్రభుత్వమే కారణమన్నారు. మహిళలకు రక్షణ లేదన్నారు. క్రిమినల్స్ పాలనలో మహిళలకు భద్రత కరవైందన్నారు. రానున్న ఎన్నికలలో మహిళా శక్తితో తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవడం ఖాయమని ఆమె ధీమాను వ్యక్తం చేశారు. మాలేపాటి నాయకత్వం వర్ధిల్లాలని మహాశక్తి వర్ధిల్లాలంటూ మహిళలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మహిళా నేతలు గోళ్ల అమరజ్యోతి, కొల్లూరు అశ్విని, రాధమ్మ, ఆయేషా, బత్తమ్మ, సుప్రజ, తదితర మహిళలు పాల్గొని మాట్లాడారు. ప్లేకార్డులు పట్టుకొని తెలుగుదేశం జెండాల రెపరెపల మధ్య ర్యాలీ నిర్వహించారు.

## ఇంటిటా సర్వే నిర్వహించండి



వరికుంటపాడు,జూలై 19,ప్రభాతవార్త : బిఎల్‌వో లు ఈ నెల 21 వ తేదినుండి ఆగష్టు 21 వ తేది వరకు ఇంటింటా సర్వే నిర్వహించి,ఓటర్ లిస్ట్ లో మార్పులు చేర్పులు చేపట్టాలని తాహాశీల్దార్ సయ్యద్ ఇక్బాల్ అన్నారు.స్తానిక కార్యాలయంలో బిఎల్‌వో ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమావేశానికి రాని వారికి షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నామన్నారు.ఓటర్ లిస్టలలో మార్పులు చేర్పులు చేపట్టే సమయంలో క్షుణ్ణంగా పరిశీలించానీ,ఏవైనా తప్పులు చేస్తే బిఎల్‌వో లే భాధ్యత వహించాలన్నారు.జాతీయ ఎన్నికల కమీషన్ నిర్దేశించిన రిజిష్టర్ ల ను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమములో డిప్యూటి తాహాశీల్దార్ నేలపాటి మల్లికార్జున,సీనియర్ సహాయకురాలు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి టీబీ ముక్తా భరత్ అభియాన్ కార్యక్రమం



వలేటివారిపాలెం జూలై 19, ప్రభాతవార్త క్షయవ్యాధిగ్రస్తులకు క్రమం తప్పకుండా పోషకాహార ధాన్యాలు వాడాలని స్దానిక వైద్యాధికారిణి డా॥ ఈ.కె.మణిదీపిక అన్నారు.బుధవారం స్దానిక ప్రాధిమిక ఆరోగ్యకేంద్రంలో ప్రధానమంత్రి టీబీ ముక్తా భరత్ అభియాన్ కార్యక్రమంలో బాగంగా పోషకాహార పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్యుల సలహా మేరకు క్షయవ్యాధి క్రమం తప్పకుండా మందులు వాడడం, బలవర్ధక ఆహారం తీసుకుంటే పూర్తిగా నివారించవచ్చన్నారు.కమ్యూనిటీ హెల్త్ అధికారి పి.శివరామయ్య మాట్లాడుతూ జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ పెంచలయ్య,టీబీ నియంత్రణాధికారి డా॥ అమర్‌నాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యసిబ్బందితోపాటు పలువురు వ్యాధి గ్రస్తులు పాల్గొన్నారు.

## ఎపిఓ గా వెలుగోటి శ్రీనివాసులు



వరికుంటపాడు,జూలై 19,ప్రభాతవార్త : జాతీయ ఉపాధి హామి పథకం ఎపిఒ గా వెలుగోటి శ్రీనివాసులు బుదవారం స్దానిక కార్యాలయంలో భాధ్యతలు స్వీకరించారు.ఈయన దుత్తలూరు లో ఈసీ గా పనిచేస్తు బదిలీ పై వరికుంటపాడు మండల ఇన్‌చార్జీ ఎపిగా నియమితులయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి వంద రోజులు పని దినాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు.

## రెండవ విడత పుస్తకాల పంపిణీ కార్యక్రమం



ఉలవపాడు,జూలై19,ప్రభాతవార్త ప్రభుత్వ పాఠశాలలకు రెండవ విడత పుస్తకాల పంపిణీ కార్యక్రమం బుధవారం ఎంఈఓ ఎంవి ప్రసాద్‌రావు,ఎంఈఓ2 రమణయ్య ప్రారంభించారు.సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ అందించిన ఎండియు వాహనయు ద్వారా ఎంఆర్ సి నుండి ప్రైమరీ,అప్పర్ ప్రైమరీ,హైస్కూల్‌లకు పుస్తకాల పంపిణీ ప్రారంభించారు.జూన్ నెలలోజగనన్న విద్యా కానుకతో పాటుగా టెక్ట్స్‌బుక్స్ ఉచితంగా పంపిణీ నిర్వహించారు.ఇప్పుడు రెండో విడత పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు ఎంఈఓ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్‌సి సిబ్బంది,సిఆర్‌పిలు పాఠశాలల వారీగా పుస్తకాలను పంపిణీ చేశారు.

## టి.బి వ్యాధిగ్రస్తులకు పోషకాహారం పంపిణి



సీతారామపురం జులై 19 ప్రభాతవార్త సీతారామపురం మండలంలోని ప్రభుత్వం వైద్యశాల నందు టి.బి వ్యాధుగ్రస్తులకు డాక్టర్ అమర్‌నాద్‌రెడ్డి ఆదేశాల మేరకు అదనపు పోషకాహారం అందించడం జరిగింది. డాక్టర్ రవికుమార్, డాక్టర్ సప్నరెడ్డి, డాక్టర్ హానీత్‌సల్మా ,సబ్‌యూనిట్ అధికారి ఎస్‌జి నౌషద్ వైద్యసిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ముఖ్యమంగా ట్యాబ్లెట్‌తోపాటు అదనపు ఆహారం తీసుకొని త్వంగా కోలుకోవాలని 2025 నాటికి టిబి అంతంకావాలి అనే నినాదంతో ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో టిబి సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు,ఎస్‌టి,ఎప్‌వి మురళీ పాల్గొన్నారు.

## చిన్నారులకు వైద్య పరీక్షలు



వరికుంటపాడు,జూలై 19,ప్రభాతవార్త : ప్రభుత్వం ఆదేశాను సారం వయస్సుకు తగ్గ బరువు లేకపోయిన చిన్నారుల కు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చిన్న పిల్లల వైద్యనిపుణులు డాక్టర్ అన్వేష్ వైద్య పరీక్షలు నిర్వహించారు.అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో గుర్తించిన 24 మంది చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించి ,ఉచితంగా మందులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీలుగా ఉన్న సమయంలో సకాలంలో వ్యాధినిరోధక టీకాలు వేయించుకోవడంతో పాటు,తరచు వైద్య పరీక్షలు చేయించుకుంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.పౌష్టికాహారం తీసుకుంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారన్నారు.ఈ కార్యక్రమములో వైద్యాధికారిణి కరిష్మా,సిహెచ్‌వో రాజశేఖర్‌రాజు,సూపర్‌వైజర్ సూర్యవతి హెల్త్ అసిస్టెంట్ యనమల శ్రీనివాసులు,స్టాఫ్ నర్సు రోజారమణి తదితరులు పాల్గొన్నారు.

## పి.ఎం యశస్వి ఉపకార వేతనాలకొరకు ధరఖాస్తుచేసుకోండి



నెల్లూరుటౌన్,జులై19,ప్రభాతవార్తః ప్రధానమంత్రి యశస్వి ఉపకార వేతనాలు పొందేందుకు ఆర్హతకలిగిన విద్యార్డులు ధరఖాస్తులను ఆన్‌లైన్‌ద్వార చేసుకోవాలని జిల్లా బి.సి సంక్షేమసంఘ అధికారి వై వెంకటయ్య కోరారు.బుధవారం సాయంత్రం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతు శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో ఉపకార వేతనాలు పొందేందుకు అన్ని అర్హతలు కలిగిన 9వతరగతినుండి ఇంటర్‌మీడియట్ వరకు చదువుతున్న వెనుకబడిన తరగతులు,ఆర్ధికంగ వెనుకబడిన తరగతులు,సంచారజాతుల కులములకు చెందిన విద్యార్డులనుంచి ధరఖాస్తులను ఇప్పటికే స్వీకరిస్తున్నామని ఆగష్టునెల 10తేదీతో ధరఖాస్తులు తీసుకునేందుకు గడువు ముగిస్తుందని ఆన్‌లైన్‌ద్వారా మాత్రమే ధరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ఆయన స్పష్టంచేశారు.పి.ఎం యశస్విద్వారా ఉపకార వేతనాలు పొందే విద్యార్డుల తల్లి,దండ్రలుల వార్షిక ఆదాయం 2.50వేల రూపాయలకు మించి వుండకూడదని ఆయన తెలిపారు.ప్రతిభ ఆదారంగ నేషనల్ టెస్టింగ్ ఏజన్సి ఈఏడాది సెప్టంబర్ 29వతేదీన నిర్వహించే పి.ఎం యశస్వి పరీక్ష 2023ద్వార విద్యా ర్డులను ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.పూర్తివివరాలకు బి.సి సంక్షేమశాఖ అదికారివారి కార్యాలయం నెల్లూరు లేదా సమీపంలో వుండే బి.సి సహాయ సంక్షేమ శాఖ కార్యాలయాలలో సంప్రదించి వివరాలు తెలుసుకోవచ్చని ఆయన సూసించారు.ఈఅవకాశాన్ని అర్హులైన విద్యార్డులు సద్వినియోగం చేసుకోవలసిందిగ కోరారు.

## అందరికి పని కల్పిస్తాం



వరికుంటపాడు,జూలై 19,ప్రభాతవార్త : జాతీయ ఉపాధి హామి పథకంలో జాబ్‌కార్డు కలిగిన పత్రి ఒక్కరికి వంద రోజులు పని కల్పిస్తామని ఏపీవో శ్రీనివాసులు అన్నారు. స్థానిక కార్యాలయంలో బుధవారం ఉపాధి సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్‌కార్డు కలిగిన ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు తప్పనిసరిగా పని కల్పించాలని, అలాగే 80 రోజులు పని చేసిన కూలీలను గుర్తించి వంద రోజులు పూర్తి అయ్యేలా సిబ్బంది కృషి చేయాలన్నారు. డీమస్టర్ విషయంలో ఫీల్డ్ అసిస్టెంట్లు అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈకార్యక్రమంలో ఈసీ హజరత్‌నాయక్, టీఏ మల్లికార్జున, బీఎఫ్‌టీ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కొండసముద్రంలో జగనన్న సురక్షకార్యక్రమం

వలేటివారిపాలెం జూలై 19, ప్రభాతవార్త మండలంలోని కొండసముద్రం గ్రామంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.సర్పంచ్ మన్నం వెంగమ్మరమేష్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలోఎంపీపీ మౌనిక, జెడ్పీటీసీ భారతిలు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు.ఈ కార్యక్రమంలో ప్రజల సమస్యలపై సత్వర పరిష్కారం చేపట్టనున్నట్లు ఎంపీడీవో రఫీక్ అహ్మద్ తెలిపారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు.సంబంధిత అధికారులు,పంచాయతీ సిబ్బంది పూర్తి సమాచారంతో హాజరుకావాలని ఆయన కోరారు.

## ప్రజా సింహగర్జనను విజయవంతం చేయండి



కలువాయి జులై 19 ప్రభాతవార్త బోడే రామచంద్రయ్యయాదవ్ నూతనంగా ప్రారంభించబోయే రాజకీయ పార్టీకి సంబంధించి ఈనెల 23 న నిర్వహించనున్న ప్రజాసింహగర్జనను జయప్రదం చేయాలని ఆర్‌సివై టీం సభ్యులు తెలిపారు. మంగళవారం కలువాయిలోని శ్రీరుక్మిణి పాండురంగస్వామి దేవస్దానం నందు సభ్యులు ఆద్వర్యంలో ప్రజా సింహగర్జన గోడ కరపత్రాలను ఆవిష్కరించారు.ముందుగా గ్రామ దేవత శ్రీకలువాయమ్మ ఆలయం నందు అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సభ్యులు మాట్లాడుతు ఎస్‌సి,ఎస్‌టి,బిసి ,మైనార్టీల అభ్యున్నతే ధ్యేయంగా రామచంద్రయ్యయాదవ్ నూతనంగా రాజకీయ పార్టీని స్దాపించబోతున్నారని ఈ సందర్భంగా విజయవాడలో 23 న నాగార్జున యూనివర్సిటీ ప్రజా వేదిక ప్రాంగణంలో మండల నుండి సభకు భారీగా తరలిరావాలని వారు పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో బిసి సంఘం నాయకులు అరిబోయిన సుందరయ్యయాదవ్,పాములూరు హరినాద్‌యాదవ్,నూటేటి నరసింహులుయాదవ్, కండే శ్రీనివాస్‌యాదవ్, మన్నారపు ఆంజనేయులు,నరాల సునీల్ పలు సామాజిక వర్గానికి చెందిన నాయకులు యువకులు పాల్గొన్నారు.

## పంటకాలువలోకి దూసుకెళ్లిన 108 వాహనం



సంగం జులై 19 ప్రభాతవార్త సంగం-కొరిమెర్ల రహదారి సమీపంలో మలుపు వద్ద 108 అంబులెన్స్ అదుపుతప్పి పంట కాలువలోకి దూసుకొని వెళ్లింది. కలిగిరి నుండి నెల్లూరు హాస్పటల్‌కి పేషింట్‌తో వెళుతున్న క్రమంలో ప్రమాదావశాత్తు అదుపుతప్పి పంటకాలువలోకి దూసుకెళ్లింది. షేషింట్‌తో సహా సిబ్బందికి గాయాలు కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. వెంటనే జెసిబి సహాయంతో 108 అంబులెన్స్‌ను బయటకు తీశారు.

## గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకోవాలి



కలువాయి జులై 19 ప్రభాతవార్త సమాజంలో విద్యావ్యవస్దలో విద్యార్డుల పట్ల సేవాభావంతో ఎన్నో మహోన్నత కార్యక్రమాలు నిర్వహించి 30 సంవత్సరాలు పైగా విద్యావ్యవస్దలో సేవలు అందించి గొప్ప వ్యక్తిగా పేరు పొందిన సడ్డా సుందరరామిరెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలని మండల విద్యాధికారి-2 గుడిగుంట శేషగిరిరావు తెలిపారు. సడ్డా సుందరరామిరెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని కోటూరుపల్లి పాఠశాలలో విద్యార్డులకు ప్లేట్లు,వాటర్‌బాటిల్స్ ,నోటిబుక్స్,తదితర విద్యాసామాగ్రిని ఎంఇఒ చేతులు మీదుగా జి.వి మురళీ కృష్ణా ఆద్వర్యంలో అందజేశారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.కృష్ణారెడ్డి,శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ స్కూల్స్‌లో అధిక పీజులు నియంత్రించండి



బుచ్చి జులై 19 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాలెం నగరపాలక పంచాయితీలో కార్పోరేట్ స్కూల్స్ లో అధిక పీజులు నియంత్రించాలని ఎన్ఎస్‌యుఐ నాయకులు ఎంఇఒకి వినతి పత్రం అందజేశారు. మండలంలో ఏ ఒక్క పాఠశాలకు ఆటస్దలం లేదని వారు ఆరోపించారు.ఈ సందర్భంగా జిల్లా అద్యక్షులు కోవూరు మహేష్ మాట్లాడుతు స్కూల్ వ్యాన్‌లలో సీట్ల పరిమితి కన్నా ఎక్కువమందిని ఎక్కించుకొని వెళుతున్నారని అన్నారు.పిల్లల జీవితాలతో ఆడుకుంటున్నారని విమర్శించారు. కార్పోరేట్ పాఠశాలలు ఇష్టాను సారంగా వ్యవహారిస్తున్నా ప్రభుత్వం పటి ్టంచుకోవడంలేదని వెంటనే ప్రభుత్వం పట్టించుకోకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో రవి,సాయి,సురేష్,పెంచలయ్య,షారుక్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధిని పరామర్శించిన వంటేరు, మన్నెమాల



కావలి, జులై 19 ప్రభాతవార్త కావలి మాజీ మున్సిపల్ చైర్మన్ గ్రంధి యానాదిశెట్టిని కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాలరెడ్డి, వైసిపి పార్టీ బహిష్కృత నేత, మాజీ ఎయంసి చైర్మన్ మన్నెమాల సుకుమార్‌రెడ్డిలు పరామర్శించారు. బుధవారం వారు వేర్వేరుగా గ్రంధి నివాసానికి వెళ్లారు. గ్రంధి సతీమణి లక్ష్మికుమారి ఇటీవల మృతి చెందడంతో పరామర్శించేందుకు వారు గ్రంధి నివాసానికి వెళ్లారు. లక్ష్మికుమారి మృతికి సంతాపం వ్యక్తం చేశారు. గ్రంధిని, ఆయన కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. ధైర్యంగా వుంటూ త్వరగా ప్రజాసేవలోకి రావాలని వారు గ్రంధిని కోరారు. అయితే ఈ సమయంలో కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డికి, మన్నెమాల సుకుమార్‌రెడ్డికి మధ్య ఏర్పడిన వైరంపై మన్నెమాల వంటేరు దృష్టికి తీసుకొచ్చిన విషయం పట్టణంలో వైరలైంది. పెద్ద చర్చనీయాంశమైంది.

## కందిలో అంతరపంటలు సాగుచేస్తే లాభదాయకం



వలేటివారిపాలెం జూలై 19, ప్రభాతవార్త ఈ వ్యవసాయ సీజనులో కందిపంట సాగుకు సంబందించి ఎల్ఆర్‌జీ 52మిని క్విట్స్‌ను ప్రభుత్వం ఉచితంగా అందచేస్తున్నట్లు సబ్ డివిజన్ వ్యవసాయ శాఖ సహాయసంచాలకులు అనసూయ తెలిపారు. మండలంలోని పోలినేనిచెరువు గ్రామంలో బుధవారం సర్పంచ్ యాళ్ల సుబ్బరాజ్యమ్మ ఆధ్వర్యంలో మండల వ్యవసాయాధికారి హేమంత్ భరత్ కుమార్‌లు నేతృత్వంలో ఈ కిట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంనకు సహాయసంచాలకులు అనసూయ మాట్లాడుతూ విత్తనశుద్ధిఅనంతరం కందిపంటలో అంతర సాగుగా సజ్జ,,మినుము,పెసర తదితర పంటలు సాగుచేస్తే లాభదాయకంగా ఉంటుందన్నారు.పిల్లిపిసర,జనుమ తదితర పంటల అంతర్గత సాగువలన పచ్చిరొట్టఎరువులు ఏర్పడతాయన్నారు. తద్వారా ఒనగూరే ప్రయోజనాలు వివరించారు.పీఎం కిసాన్ లబ్ధిచేకూరాలంటే ప్రతి ఒక్కరైతూ కేవైసీ చేయించుకోవాలని సూచించారు.ఏవో భరత్‌కుమార్ మాట్లాడుతూ పోలినేనిచెరువు, అంకభూపాలపురం, వలేటివారిపాలెం గ్రామాలకు 3క్వింటాల్ కందివిత్తనాలు మంజూరైనట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది రవీంద్ర,రైతులు కైపు మాల్యాద్రి,శనివారపు మాలకొండయ్యతోపాటు పలువురు ఉన్నారు.

## 23న అలిచెర్లబంగారుపాళెంలో ఉచిత మెగా వైద్యశిబిరం

**బిట్రగుంట, జులై 19 ప్రభాతవార్త** బోగోలు మండలం అలిచెర్లబంగారుపాళెంలో ఈ నెల 23వ తేదిన కాండ్ర యువనేస్తం వ్యవస్థాపక అధ్యక్షులు కాండ్ర సతీష్‌నాయుడు సహకారంతో నెల్లూరు మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు కాండ్ర సతీష్‌నాయుడు బుధవారం విలేకర్లకు తెలిపారు. జువ్వలదిన్నె పంచాయతీలోని అలిచెర్లబంగారుపాళెంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించే ఈ వైద్యశిబిరానికి గుండె, న్యూరాలజిస్ట్, ఆర్థోపెడిక్, షుగర్ వ్యాధి నిపుణులు, క్యాన్సర్ వ్యాధి నిపుణులు హాజరవుతారని కావున ఈ సదవకాశాన్ని మండలంలోని మత్స్యకార గ్రామాలతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన వారు ఉచితంగా వైద్య పరీక్షలు, మందులు తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. గతంలో ఈ వ్యాధులకు సంబంధించి చికిత్స పొందే రోగులు తమ పాత రిపోర్టులను తీసుకురావాల్సిందిగా ఆయన సూచించారు.

## విశ్వకర్మ లెజండరీ జాతీయ పురస్కారాలకు దరఖాస్తు చేసుకోవాలి



**కావలి రూరల్, జులై 19 ప్రభాతవార్త** విశ్వకర్మ జయంతి 2023 సంవత్సరాన్ని పురస్కరించుకొని వివిధ రంగాలలో కృషి చేసిన వారు విశ్వకర్మ లెజండరీ జాతీయ పురస్కారాలకు దరఖాస్తులు చేసుకోవాలని విశ్వకర్మ సేవా ట్రస్ట్ పురస్కారాల కమిటీ సభ్యులు బ్రహ్మశ్రీ మాచవరం గౌరిశంకరాచార్యులు, బ్రహ్మశ్రీ డాక్టర్ ఎస్.బాలబ్రహ్మాచారిలు తెలిపారు. తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. సాహిత్యం, రచన, కవులు, కళాకారులు, సంగీతం, నృత్యం, భరతనాట్యం, కూచిపూడి, కోలాటం, చిత్రలేఖనం, శిల్పం, నాటకం, జానపదం, మిమిక్రి, అవధానం, విద్య, వైద్యం, ఇంద్రజాలం, ముఖాభినయం, హరికథ, బుర్రకథ, ఒగ్గుకథ, రంగస్థల కళాకారులు, జ్యోతిష్యం, వాస్తు, ఆయుర్వేదం, యోగా, సామాజిక సేవ, భజన, క్రీడలు, షార్ట్ ఫిలిం, పర్యావరణ పరిరక్షణ,ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యార్థి, గ్రామీణాభివృద్ధి, పట్టణ, గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు, వివిధ రంగాలలో పనిచేస్తున్న వారు ఈ పురస్కారాలకు దరఖాస్తులు చేసుకోవచ్చునని తెలిపారు. విశ్వకర్మ లెజండరీ జాతీయ పురస్కారాల ప్రధానోత్సవం సెప్టెంబరు 10వ తేది విజయవాడలో జరుగుతుందని తెలిపారు. వివరాలకు సెల్ నెంబర్లు 9985275385,9441178030లలో సంప్రదించాలని వారు కోరారు.

## సంయుక్త సేవా సంస్థ ద్వారా పేదలకు కుట్టుమిషన్లు వితరణ



**కావలి రూరల్, జులై 19 ప్రభాతవార్త** సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో పేద మహిళల స్వయం ఉపాధికి కావలి వెంగళరావునగర్‌లోని సంస్థ కార్యాలయంలో బుధవారం సంస్థ సభ్యుల సహకారంతో కుట్టుమిషన్లు వితరణ చేశారు. పేద మహిళలు ఐదు మంది కళ్యాణి, రెహమతున్నిసా, జరీనా, కౌసల్య, చాముండేశ్వరిలకు కుట్టుమిషన్లు అందజేశారు. ఈ సందర్బంగా వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవాధ్యక్షులు ఎస్.కె.ఖాదర్‌బాషా, సంస్థ గౌరవ సభ్యులు యం.అజిత్‌బాబులు మాట్లాడారు. సంయుక్త సేవా సంస్థ ద్వారా గతంలో ఉచితంగా కుట్టుశిక్షణ నేర్చుకున్న మహిళలకు కుట్టుమిషన్లు వితరణ చేయడం సంతోషంగా వుందన్నారు. నేడు కుట్టుమిషన్లు తీసుకున్న మహిళలు బట్టలు బాగా కుట్టి తద్వారా వచ్చిన సంపాదనతో కుటుంబాన్ని పోషించుకునే స్థాయికి ఎదగాలన్నారు. కుట్టుమిషన్లు అందజేసిన సంయుక్త సేవా సంస్థ సభ్యులను అభినందించారు. కుట్టుమిషన్లు తీసుకున్న మహిళలు మాట్లాడుతూ తమకు ఉచితంగా కుట్టు శిక్షణను ఇవ్వడమే కాకుండా ఉచితంగా కుట్టుమిషన్లను అందజేసి అండగా నిలిచిన సంయుక్త సేవా సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర, సంస్థ గౌరవ సభ్యులు యం.వి.ప్రసాదరావు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి



**కోవూరు జులై 19 ప్రభాతవార్త :** జగనన్న కాలనీల్లో జరుగుతున్న గృహ నిర్మాణాల్లో పనులు చేపట్టే కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి అని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరు మండలం నందలగుంట జగనన్న లేఅవుట్‌లో జరుగుతున్న నిర్మాణ పనులను బుధవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ చేపట్టే పనుల్లో ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి సాగాలన్నారు. అదేవిధంగా నిర్మాణాలు వేగవంతం అయ్యేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ పరిశీలనలో గృహ నిర్మాణ శాఖ ఏఈ మాధవయ్య, వర్క్ ఇన్‌స్పెక్టర్లు , ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉన్నారు.

## బడి ఈడు పిల్లలు బడి బయట ఉండడానికి వీలులేదు



**కోవూరు జులై 19 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో బడి ఈడు కలిగిన పిల్లలు బడి బయట ఉండడానికి వీలు లేదని, ఈ దిశగా మండలంలోని అన్ని క్లస్టర్లలో ఉన్న సీఆర్‌పీలు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని మండల విద్యాశాఖ అధికారి రహీమ్ అన్నారు. కోవూరులోని మండల ప్రాథమిక విద్యావనరుల కేంద్రంలో బుధవారం మండలంలోని అన్ని క్లస్టర్లకు సంబంధించిన సీఆర్‌పీలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈ విషయంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించారని, దీనిని దృష్టిలో పెట్టుకుని సీఆర్‌పీలు తమకు కేటాయించిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు జగనన్న విద్యాకానుకలు, జగనన్న గోరుముద్ద, దీంతో పాటు డిజిటల్ బోధన, నాణ్యమైన విద్య అందిస్తున్నారని, ఈ విషయంపై విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేకంగా చర్చించి, బడి ఈడు కలిగి బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి వారిని పాఠశాలలో చేర్పించేలా సీఆర్‌పీలు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి-2 వై. చెంచులక్ష్మమ్మ, సీఆర్‌పీలు ఉన్నారు.

## ఈ క్రాప్ వలన రైతుకే ఉపయోగాలు



**కోవూరు జులై 19 ప్రభాతవార్త :** వ్యవసాయం సాగు చేసే ప్రతి రైతు తాము సాగు చేసిన పంటల వివరాలను ఈ క్రాప్‌లో నమోదు చేసుకోవడం వలన వారికి అనేక ఉపయోగాలు ఉన్నాయని మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు ,కోవూరు ప్రాంతంలో జరుగుతున్న ఈక్రాప్ నమోదు కార్యక్రమాన్ని బుధవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ క్రాప్ నమోదు చేసుకోవడం వలన ప్రకృతి వైపరీత్యాలు, ఇతరత్రా కారణాల మూలంగా పంటనష్టం సంభవిస్తే దానికి సంబంధించి నష్ట పరిహారం పొందేందుకు ఈ క్రాప్ నమోదు తప్పనిసరి అన్నారు. రైతులు దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ క్రాప్ నమోదు చేస్తున్న గ్రామ వ్యవసాయ సహాయకులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు, రైతులు ఉన్నారు.

## సాంకేతిక నైపుణ్యాలపై మరింత అవగాహన



**కోవూరు జులై 19 ప్రభాతవార్త :** ఇంజనీరింగ్ చదివే విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను మరింత పెంపొందించుకునేందుకే ఇటువంటి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని, వీటిని వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో జేఎస్‌డబ్ల్యూ సిమెంట్ కంపెనీ ఆధ్వర్యంలో 2,3 సంవత్సరం చదువుతున్న ఇంజనీరింగ్ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి పి. ఉమా సాయికృష్ణ మాట్లాడుతూ సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు జీజీబీఎస్ యొక్క ప్రయోజనాలు , డోరబులిటీ వంటి సాంకేతిక విషయాలపై మరింత అవగాహన కల్పించేందుకే ఇటువంటి కార్యక్రమాలను తరచుగా తమ కళాశాలలో నిర్వమిస్తూనే ఉన్నాన్నారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికేట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జేఎస్‌డబ్ల్యూ సిమెంట్ కంపెనీ రిసోర్స్ పర్సన్ కె. రాఘవ, హరినారాయణ, ఎం. శివప్రసాద్‌లు విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.

## నిర్మాణాలు వేగవంతం అయ్యేందుకు సహకరించాలి



**కోవూరు జులై 19 ప్రభాతవార్త :** జగనన్న కాలనీల్లో నిర్మాణాలు చేపడుతున్న లబ్దిదారులు ఆ నిర్మాణాలు మరింత వేగవంతం అయ్యేందుకు తమవంతు సహకారం అందించాలని గృహ నిర్మాణ శాఖ డీఈ దయాకర్ అన్నారు. కోవూరు మండలం చెర్లో గాంధీ సంఘం జగనన్న లేఅవుట్‌లో జరుగుతున్న నిర్మాణ పనులను ఆయన పరిశీలించి లబ్దిదారులతో పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇళ్ల నిర్మాణం చేపట్టిన ప్రతి లబ్దిదారునికి తమ శాఖ ద్వారా సిమెంట్, కమ్ములు, ఇసుకను అందజేయడం జరుగుతుందని, తద్వారా నిర్మాణాలు వేగవంతం అయ్యేందుకు చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ఏఈ మాధవయ్య, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉన్నారు.

## జగనన్న విద్యాకానుక పంపిణీకి ఎండీయూ వాహనాలు



**కోవూరు జులై 19 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలకు అందిస్తున్న జగనన్న విద్యాకానుక కిట్లను గోదాములో ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి పాఠశాలలకు సరఫరా చేసేందుకు సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ వ్యవప్రయాసలకు లోను కావాల్సిన పరిస్థితి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం తెల్ల రేషన్ కార్డు దారులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న ఎండీయూ వాహనాలను జగ´నన్న విద్యాకానుక కిట్లను పంపిణీ చేసేందుకు వాడుకోవాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయి. ఈ నేపథ్యంలో మండల ప్రాథమిక విద్యావనరుల కేంద్రం నుంచి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు రెండవ విడత జగనన్న విద్యాకానుక కిట్లను ఈ వాహనం ద్వారా పాఠశాలలకు పంపిణీ చేసేలా మండల విద్యాశాఖ తగు చర్యలు చేపట్టింది. ప్రస్తుతం మూడు ఎండీయూ వాహనాలు ఈ జగనన్న కిట్లను పంపిణీ చేసేందుకు మండల విద్యాశాఖ బుధవారం చర్యలు చేపట్టింది.

## జగనన్న సురక్షను పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలి



**కోవూరు జులై 19 ప్రభాతవార్త :** వలంటీర్లు , గృహ సారథులు, సచివాలయ ఉద్యోగులు సమిష్టి కృషితో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరు మండలం కోవూరు గ్రామ పంచాయతీ5 గ్రామ సచివాలయంలో బుధవారం వలంటీర్లు, గృహ సారథులు, సచివాలయ ఉద్యోగులకు జగనన్న సురక్షపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన వారందరికీ ప్రతి ఇంటిలో ప్రభుత్వ పథకాలు అందాలన్నదే ఈ సురక్ష కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశమన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని పారదర్శకంగా చేపట్టి మండలానికి మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో , పంచాయతీ కార్యదర్శి, తదితరులు ఉన్నారు.

## అమలు చేస్తున్న పథకాలన్నీ కేంద్ర ప్రభుత్వానివే



**కోవూరు, జులై 19 ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ 9 సంవత్సరాల పాలనలో ఆంధ్రరాష్ట్రానికి ఇచ్చిన నిధులను చేపట్టిన పనులను కరపత్రాల రూపంలో గడపగడపకు వెళ్లి ప్రజలకు తెలియజేయడం జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షుడు రఘురామయ్య తెలిపారు. అని మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు రఘురామయ్య తెలిపారు. కోవూరు మండలం కోవూరు పంచాయతీ పరిధిలోగడపగడపకు బీజేపీ కార్యక్రమాన్నో బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాల్లో అధిక శాతం కేంద్ర ప్రభుత్వానివే ప్రధానమంత్రి నరేంద్రమోడీ అమలు చేస్తున్న పథకాలకు వాటి అక్షరాలు పేరు మార్చి తన పథకాలుగా చెప్పుకోవడం వైసీపీ ప్రభుత్వం యొక్క చేతకాని తనంగా తాము భావిస్తున్నామన్నారు. 2020 నుంచి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా ఉచితంగా బియ్యం ఇస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న బియ్యాన్ని మధ్యలో ఆపివేసి కేంద్రం ఇస్తున్న బియ్యానికి తనదిగా చెప్పుకుంటూ కనీసం ప్రధానమంత్రి బొమ్మ లేకుండా ఆటో తరలించడం ఏమనాలన్నారు. పేదల ఇళ్లకు నిధులు ఇవ్వడం, అంగన్‌వాడీ కేంద్రాలకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు అనేక పథకాలను కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రత్యేకంగా ఆడపిల్లల కోసం సుకన్య సమృద్ధి యోజన పథకం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని 259479 మంది వీధి వ్యాపారులకు 304 కోట్ల మేర రుణ సహాయాన్ని కేంద్ర ప్రభుత్వం చేసినా ఆ పథకాలన్నీ ఈ ప్రభుత్వం తమవిగా చెప్పుకోవడం దారుణమన్నారు. ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేసేందుకే తాము ఈ కార్యక్రమాన్ని గడపగడపకు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శి నగేష్, ఉపాధ్యక్షుడు పెంచల్‌రెడ్డి, జనార్ధన్, మల్లికార్జున, సుబ్బారెడ్డి, తదితరులు ఉన్నారు.

## నేడు పున్నూరుకు ఎమ్మెల్యే ప్రసన్న రాక

**ఇందుకూరుపేట, జులై 19, ప్రభాతవార్త** మండలంలోని పున్నూరు గ్రామంలో గురు, శుక్రవారం రెండు రోజులు కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం ప్రచార కార్యక్రమంలో పాల్గొంటారని, వీరితో పాటు 21న జిల్లా కలెక్టర్ హరినారాయణన్ పాల్గొంటారని రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్ తెలిపారు. మండల వైసీపీ నేతలు, కార్యకర్తలు, అధికారులు మీడియా ప్రతినిధులు రెండు రోజుల కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## నాలుగేళ్ళలో రూ.10కోట్ల దోపిడీ

### రంగనాథస్వామి ఆస్తులు ఆదాయాన్ని దోచేస్తున్న అనిల్
### విడతలవారీగా నీ అవినీతి బయటపెడతా



**నెల్లూరు జులై 19, ప్రభాతవార్త-వైద్యం** నగర ఎమ్మెల్యే పోలుబోయిన అనిల్‌కుమార్ యాదవ్, ఆయన అనుచరులు, ఆ దేవస్థాన ఈఓలు కలిసి గతంలోనే నగరంలోని వినాయక హాల్ ఎదురుగా ఉన్న దాదాపు రూ.20కోట్ల విలువచేసే రంగనాథస్వామికి చెందిన భూమిని దోచుకునేందుకు సిద్ధమైయ్యారని, ఆ సమయంలో కొంతమంది హిందువు భక్తులు హైకోర్టుకు వెళ్ళి స్టే తీసుకురావడంతో ఆ దోపిడికి అడ్డుకట్ట పడిందని తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కప్పిర శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో కప్పిర విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ మన్సూర్ నగర్ ఎదురుగా రంగనాథుడికి సంబంధించి రూ.120 నుంచి 150 కోట్ల విలువచేసే పొలానికి టెండర్లు వేసి రూ.లక్ష డిపాజిట్ చేసి, ఈఎండి రూ.27లక్షలు కట్టకుండానే వేలం పాటికి వస్తే దేవస్థాన భక్తులందరూ కలిసి అడ్డుపడి ఆ వేలంపాటని నిలిపివేయడం జరిగిందని, సిగ్గు ఉన్న వాడు ఏవడైనా దేవుడి ఆస్తులు దోచుకునేందుకు సిద్ధపడడన్నాడు. అనిల్ మంత్రి అయిన తరువాత అత్యంత అవినీతిపరుడిగా ఈ జిల్లాలో అనిల్ పేరు పొందాడన్నారు. నీలాగా అవినీతికి పొంగూరు నారాయణ పాల్పడలేదని, నీతినిజాయితీగా అంచెలంచెలుగా ఎదిగాడని నారాయణను కొనియాడారు. నువ్వా ఆయనను విమర్శించేదని మండిపడ్డాడు. నారాయణ రెండున్నర కోట్లు దోచుకుని ఉంటే నాలుగున్నరేళ్ళలో దానిని నిరూపించవచ్చుకదాని, మరోసారి పనికిమాలిన మాటలు సరికాదని హితవు పలికారు. ఉచితంగా రమేష్, అతని మిత్రులు కలిసి భక్తులకు ప్రసాదాలు పంచుతుంటే అతనిని తొలగించి పాదర్తి బాలాజీ అతనని పెట్టి ఉచిత ప్రసాదాలు పెట్టి దానికి రూ.6లక్షలు, ఈ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ఆ ఉచిత ప్రసాదాల్లోనే రూ.25లక్షలు గోల్‌మాల్ చేశారన్నారు. బ్రహ్మోత్సవాల్లో చలవ పందిర్లు, తాగునీరు, విద్యుత్ దీపాలు, దేవాలయ రంగులు ఖర్చు నిమిత్తం లక్షలాది రూపాయలను దోచుకుంటున్నారని వెల్లడించారు. అనిల్ అనుచరుడు కొణిదల సుధీర్ దేవుడి స్థలాన్ని లీజుకి తీసుకుని హిందు దేవాలయానికి సంబంధించిన స్థలాన్ని అన్యమతస్తులకు రెట్టింపు అద్దెకి లీజుకి ఇవ్వవచ్చునాని సూటిగా ప్రశ్నించారు. దేవాలయ వెనుకభాగంలో కార్యాలయం కడుతున్నారని అది కార్యాలయం, స్వామి వారికి సంబంధించిన వాహనాల భద్రతకు ఏర్పాటు చేస్తున్నారని, దాని విలువ సుమారు రూ.50 నుండి 60లక్షలు విలువ ఉంటుందన్నారు. దానిని కూడా సుధీర్ బినామీ పేరుతో కాంట్రాక్టు చేసి దోచుకుంటున్నాడన్నారు. ఇటీవల కాలంలో 250 గ్రాముల బంగారం, ఒకట్నిర కేజీ వెండి పోయిందని, ఈ మధ్య విచారణ చేసిన అధికారులు వెల్లడించడం జరిగిందని, భక్తులు సమర్పిస్తున్న కానుకలను కనీసం రికార్డులు లేకపోవడం చూస్తూంటే రంగడి ఆస్తులకే కాక అనిల్, ఆయన అనుచరులు, ఆలయ ఈఓలు ఆదాయానికి కూడా గండికొడుతున్నారనడంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదన్నారు. గోపురానికి ఆలయానికి మద్యలో రేకులను ఒక భక్తుడు దానం చేస్తే దానికి బిల్లులు, దేవుడి కైంకర్యానికి కావాల్సిన సరుకుల కొనుగోలులో లక్షలాది కుంభకోణం చోటు చేసుకుందన్నారు. అనిల్ నీకు దమ్ముంటే గురువారం రంగనాథస్వామి దేవాలయానికి వచ్చి నిజా నిజాలు నిరూపించుకోవాలని, హిందూ బంధువులంతా వస్తామని నేను చెప్పినవి నిజాలని నిరూపిస్తానని నువ్వు అవి అబద్ధమని నిరూపించగలవాని కప్పిర సవాల్ చేశారు. ఆ దేవస్థాన చైర్మన్ శివాచారి పుట్టినరోజు, వైసీపీ నాయకుల పుట్టినరోజులకి దేవస్థాన డబ్బులతోనే దేవస్థానంలోనే ప్రసాదాలు చేయించి నేరుగా నాయకుల ఇళ్లకే ప్రసాదాలు పంపిస్తారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన నాలుగున్నరేళ్ళలో రూ.10 కోట్ల పైచిలుకు దోచుకున్నారన్నారు. అనిల్ మీరు రంగనాథస్వామి దేవస్థానంలో దోచుకుంటున్న దోపిడిపై రోజు మార్చి రోజు నీ అవినీతిని విడతలవారీగా బయటపెడతానని శ్రీనివాసులు హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎం విష్ణువర్ధన్, హెచ్ఎస్ కుమార్, వెంకయ్యయాదవ్, మేకల రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వంగలపూడిని ఎదుర్కొనే దమ్ములేకే అసభ్యకరపోస్టులు




**నెల్లూరు జులై 19, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనితని ఎదుర్కునే దమ్ము, ధైర్యంలేకే ఆమెపై అసభ్యకర పోస్టులను వైసీపీ నాయకులు సోషల్ మీడియాలో పెడుతున్నారని నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు పనబాక భూలక్ష్మి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. బుధవారం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలో రాజరాజేశ్వరమ్మ వారి ఆలయ వద్ద పనబాక ఆధ్వర్యంలో మహిళల ఆత్మగౌరవ ర్యాలీ చేశారు. ఈ సందర్బంగా భూలక్ష్మి మాట్లాడుతూ వైసీపీ ఏర్పడిన నాలుగేళ్ల నాలుగునెలల్లో మహిళలకు ప్రాణ, మానాలకు రక్షణ కరువైందని, ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలు, అక్రమాలు, హత్యలు, మానభంగాలు జరుగుతున్న వాటిని ప్రశ్నిస్తే వారిని మానసికంగా కుంగదీసేందుకు ఎలాంటి దిగజారుడు పనులకైనా ఈ ప్రభుత్వం వెనుకాడడంలేదని మండిపడ్డారు. ప్రభుత్వం మహిళలపై చేస్తున్న ఆకృత్యాలకు అండగా ఉంటూ వారి కోసం పోరాడి న్యాయం చేస్తున్న అనితని, ఒక మహిళని కూడా చూడకుండా వైసీపీ సోషల్ మీడియా ఆమెని టార్గెట్ చేయడం సిగ్గుచేటన్నారు. జగన్‌ని వంగలపూడి అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక సోషల్ మీడియాలో పోస్టులను పెట్టి పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వారిని ప్రశ్నించిన, తప్పులను ఎత్తిచూపినా మహిళలను ఆర్థికంగా మానసికం, రాజకీయంగా దెబ్బతీయటమే ప్రభుత్వ లక్ష్యంగా మారిందన్నారు. రాష్ట్రంలో మహిళలపై అసభ్యకరంగా పోస్టులు పెడితే పట్టించుకోని మహిళా కమిషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ, సీఎం సతీమణిపై అసభ్యకరంగా పోస్టు పెడితే తక్షణమే డీజీపీకి కంప్లైంట్ చేస్తారాని, మీరు రాష్ట్ర మహిళా రక్షక కమిషనరా లేక సీఎం కుటుంబానికి కమిషనరాని సూటిగా ప్రశ్నించారు. జగన్ ఇకనైనా రాష్ట్ర మహిళలకు రక్షణ కల్పించి రాజుకు ఉండాల్సిన లక్షణాలను కనపరచాలని ఆమె హితవు పలికారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంటు టీడీపీ కార్యదర్శి కొమారి విజయ, కప్పిర రేవతి, సుశీలమ్మ, పద్మజ, గోడ పద్మ, శ్రీదేవి, శివలక్ష్మి, బుజ్జమ్మ, మంగమ్మ, బట్ట ప్రమీలమ్మ, సెల్వి తదితరులు పాల్గొన్నారు.

## భాస్కర్‌రెడ్డిని సన్మానించిన శ్రీధర్‌రెడ్డి



**నెల్లూరు జులై 19, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిశీలకులు నెలబల్లి భాస్కర్‌రెడ్డిని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆయనను శాలువా కప్పి సత్కరించారు. ఈ సన్మాన కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య, మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ కిలారి వెంకటస్వామినాయుడు, నగర నియోజకవర్గ అధ్యక్షుడ మామిడాల మధు, నెల్లూరు పార్లమెంటు టీడీపీ మహిళా అధ్యక్షురాలు పనబాక భూలక్ష్మి, కందిరాజు వెంకటసుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

## చిరంజీవి జన్మదిన వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ




**నెల్లూరు జులై 19, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని మద్రాసు బస్టాండు సమీపంలో ఉన్న ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నెల్లూరు జిల్లా శాఖ సమావేశ మందిరంలో అఖిల భారత చిరంజీవి యువత పిలుపు మేరకు, నెల్లూరు జిల్లా చిరంజీవి యువత ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాల పోస్టర్‌ను రాష్ట్ర చిరంజీవి యువత ఉపాధ్యక్షుడు వై రవికుమార్ బుధవారం ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణలో కే కృష్ణారెడ్డి, కొట్టే వెంకటేశ్వర్లు, నెల్లూరు జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు సురేష్, నెల్లూరు జిల్లా పవన్‌కళ్యాణ్ యువత అధ్యక్షుడు గుడి హరికుమార్‌రెడ్డి, వరుణ్‌తేజ, యువత నగర అధ్యక్షుడు గుర్రం కిషోర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## గిరిధర్‌రెడ్డి సమక్షంలో భారీగా టీడీపీలో యువత చేరిక



**నెల్లూరు జూలై 19, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి సమక్షంలో భారీగా యువత బుధవారం టీడీపీలో చేరారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి చెందిన సందీప్, భాస్కర్, శ్రీకాంత్, బాదుల్లా, రాహుల్ సాయి, మస్తాన్‌ల ఆధ్వర్యంలో సుమారు 200వందలమంది యువకులు టీడీపీలో చేరారు. ఉదయం 11గంటలకు భారీ ఊరేగింపుతో రూరల్ ఎమ్మెల్యే కార్యాలయానికి యువత చేరుకున్నారు. కోటంరెడ్డి సోదరులు, తెలుగుయువత అధ్యక్షుడు కాకర్ల తిరుమలనాయుడులు పార్టీలో చేరేవారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య, రాష్ట్ర రైతు కార్యదర్శి గున్నయ్య, జలదంకి సుధాకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గృహనిర్మాణాలపై అధికారులతో సమీక్షా సమావేశం



**ఆత్మకూరు,జులై19ప్రభాతవార్త:** నెల్లూరులోని మేకపాటి క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఆత్మకూరు నియోజకవర్గ గృహ నిర్మాణ శాఖ అధికారులు, ఎంపిడిఒలతో స్థానిక ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గాన్ని నుడా పరిధిలోకి తీసుకురావడంతో సుమారు 15వేల గృహాలు మంజూరయ్యాయని , డిసెంబర్‌లో గృహనిర్మాణాలు పూర్తిచేసేలా అధికారులు లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. గృహనిర్మాణాలు అత్యంత నాణ్యతా ప్రమాణాలతో జరగాలని, అధికారులందరూ ఈ విషయమై దృష్టిసారించాలన్నారు. నూతన టెక్నాలజీ నిర్మాణాలు జరిగే విధంగా చూస్తే ఇంకా వేగంగా నిర్మాణాలు పూర్తవుతాయన్నారు. ఆదిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. లబ్ధిదారులే స్వయంగా ఇళ్ళనిర్మాణాలు చేపట్టేలా ప్రోత్సహిస్తే మరింత వేగంగా గృహనిర్మాణాలు పూర్తవుతాయన్నారు. గృహనిర్మాణాలు చేసుకుంటున్న వారికి మెప్మా, పొదుపు ద్వారా అదనంగా నగదు అందచేయడం జరుగుతుందని, ఆదిగమను తీసుకున్న ప్రతి ఒక్కరూ ఇళ్ళ నిర్మాణాలు ప్రారంభించి పూర్తిచేసేలా చూడాలన్నారు. లేఅవుట్లలో రోడ్లు, డ్రైనేజీ, విద్యుదీకరణ పూర్తిచేసి గృహాలు లబ్ధిదారులకు అందచేస్తే వారు సంతోషంగా ఉంటారని, ఆయా శాఖల అధికారులు ఈ విషయమై సమన్వయం చేసుకొని త్వరితగతిన ఏర్పాట్లు చేసేలా చూడాలని ఆదేశించారు.

## మొహరం వేడుకలను ప్రశాంతంగా జరపండి



**ఆత్మకూరు,జులై19ప్రభాతవార్త:** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ఎల్ఆర్‌పల్లి పీర్లచావిడి వద్ద నిర్వహించే మొహరం వేడుకలకుస్థానిక యువత శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డిని ఆహ్వానించారు. ఎన్నో సంవత్సరాలుగా ఇక్కడ మొహరం వేడుకలను నిర్వహిస్తున్నామని,అన్నదానం సైతం నిర్వహిస్తామని తెలపడంతో ఎమ్మెల్యే వారిని అభినందించారు. ఈసంవత్సరం నిర్వహించే మొహరం అన్నదానానికి 25వేల రూపాయలను యువతకు అందజేసి మొహరం వేడుకలను ఆనందంగా జరుపుకోవాలన్నారు. ఈసందర్భంగా వైసిపి నాయకులు, యువకులు ఎమ్మెల్యేకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## ప్రతి అధికారికి జవాబుదారీతనం వుండాలి



**జలదంకి, జులై19, ప్రభాతవార్తః** సమస్యలపై సమగ్ర విచారణచేసి గ్రామ,పంచాయతి,మండలస్తాయిలోనే పరిష్కరించే దిశగా పనిచేయాలేతప్ప తప్పించుకునే ప్రయత్నంచేయకూడదని ప్రతి అధికారి జవాబుదారీతనంతో పనిచేయాలని కావలి ఆర్.డి.ఒ శీనానాయక్ పేర్కొన్నారు.జలదంకి మండలం కేశవరం పంచాయతి తిమ్మసముద్రంలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం సర్పంచ్ రావి ప్రసాద్ అధ్యక్షతన జరిగింది.దీనికి హాజరై ఆర్.డి.ఒ మాట్లాడారు.జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మండలంలో విజయవంతంగ నిర్వహించారని ప్రశంశించారు.ప్రజలకు అవసరమైన ధృవీకరణ పత్రాలపై సర్వే నిర్వహించి అవసరమైన సర్టిఫికేట్లు అందజేయడం జరిగిందన్నారు.అయితే జగనన్నకు చెబుదాంపై ప్రత్యేక దృష్టిపెట్టాలని సూసించారు.మండలంలోని కేశవరం,గట్టుపల్లి,బ్రాహ్మణక్రాక తదితర గ్రామాల ప్రజలు సమస్యలపై డివిజన్,జిల్లాకేంద్రానికి వెళ్ళి విన్నవిస్తున్నారని అన్నారు.అంటే ఇక్కడ అధికారులు పనులు పరిష్కరించడంలేదనే కదా,ఇలా ఎందుకు జరుగుతుందని ప్రశ్నించారు.ఇకనుంచి జనాలను తిప్పుకోకూడదు,వారిని తిప్పిపంపకూడదని అన్నారు. ఎంతటి సమస్యనైనా పరిష్కరించాల్సిందే ఇది పక్కాగా జరగాలని స్పష్టంచేశారు.అంతకుముందు అన్నిశాఖల అధికారులు తమశాఖల పరిధిలో ఏమైనా సమస్యలు వున్నాయా వుంటే తమదృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని అన్నారు.కావలి డి.ఎల్.డి.ఒ కనకదుర్గాభవాని దృవీకరణ పత్రాల మంజూరులో ఖచ్చితత్వం పాటించారాలేదా అని ఆరాతీశారు.ఇంకా ఎవరికైనా అవసరమైన సర్టిఫికేట్లు అందాల్సివుంటే సభదృష్టికి తీసుకురావాలని కోరారు.ఈకార్యక్రమంలో ఎం.పి.డి.ఒ శ్రీధర్,తహసిల్దార్ పద్మావతి,ఎ.ఒ శైలజ,ఎ.పి.ఒ శ్యామలగృహనిర్మాణశాఖ ఎ.ఇ,విద్యాశాఖాదికారులు శ్రీధర్,నాగేశ్వరరావు,వి.ఆ ర్.ఒలు,కార్యదర్శులు ,సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు, అంగన్‌వాడీ వర్కర్లు తదితరులుపాల్గొన్నారు.

## దుకాణాలు తనీకి చేసిన పోలీసులు

**ఉదయగిరి జులై 19 ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరిలోని పలుదుకాణాలను ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి తన సిబ్బందితో కలిసి తనీఖిలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జిల్లా ఎస్పి డాక్టర్ తిరుమలేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు సి.ఐ గిరిబాబు సూచనల మేరకు మండలంలోని పలు దుకాణాలలో యాసిడ్ వంటి రసాయనాలు విక్రయిస్తున్నారమేనని తనీకిలు చేపట్టారు.పట్టణంలోని పలు షాపింగ్‌మాల్స్,దుకాణాలు, బ్యాటరీ షాపులలో ఈ తనీఖిలు నిర్వహించినట్లు తెలిపారు.



## ప్రతిభచూపిన విద్యార్థులకు నగదు అందజేసిన సిఐ





**వింజమూరు, జులై19ప్రభాతవార్త:** ఆయన పోలీసు శాఖ శిగలో మెరుస్తున్న ఆణిముత్యం... ఆయన ఎక్కడ పనిచేసినా తన సువిశాల హృదయంతో ఒకవైపు శాంతిభద్రతలను పరిరక్షిస్తూ మరోవైపు ఫ్రెండ్లీ వాతావరణంలో పోలీస్‌శాఖ కీర్తిప్రతిష్టలను మరింత ఇనుమడింపచేస్తూ ప్రజల ఆప్యాయతా అనురాగాలను చూరగొంటూ వస్తున్నారు. ఆయనే (కలిగిరి సిఐ సాంబశివరావ్, )ప్రస్తుత వినుకొండ సిఐ సింగరేసు సాంబశివరావ్. కలిగిరి సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా 2021 జులై1న బాధ్యతలు స్వీకరించిన సాంబశివరావ్ తన సర్కిల పరిధిలోని వింజమూరులోని పేరెన్నికగన్న శ్రీచైతన్య, నారాయణ, కార్పోరేట్ పాఠశాలలతోపాటు మరికొన్ని పాఠశాలలు వింజమూరులో ఉన్నప్పటికీ ప్రభుత్వ విద్యకు ప్రోత్సాహం అందించాలనే ధృఢసంకల్పంతో తమ ఇద్దరు పిల్లలు భద్రిపూజిత, దీక్షంత్ గణేష్ లను వింజమూరులోని బాలుర ఉన్నతపాఠశాలలో చేర్పించి సామాన్య రీతిలో వారిని పాఠశాలకు పంపిస్తూ విద్యాబోధన చేయించారు. ఈక్రమంలో పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశానికి విద్యార్థుల తండ్రిగా ముఖ్యఅతిథిగా వచ్చిన సాంబశివరావ్ అక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులు అమలు చేస్తున్న అత్యుత్తమ బోధనాతీరును తెలుసుకొని గతంలో ఫలితాలు సాధించిన విద్యార్థుల వివరాలను సేకరించి ఉపాధ్యాయులను ప్రోత్సహించేందుకు 2023లో 10వ తరగతి పరిక్షా ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ,తృతీయ శ్రేణుల్లో నిలిచిన విద్యార్థులకు తన నెలసరి జీతంలో భాగంగా 50వేల రూపాయలను అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ క్రమంలో సిఐ సాంబశివరావ్ బుధవారం పాఠశాలలో జరిగిన బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులకు ప్రత్యేక సన్మాన కార్యక్రమంలో భాగంగా తాను ఇచ్చిన మాట మేరకు 50వేల రూపాయల నగదును ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈక్రమంలో 10వ తరగతి పరిక్షా ఫలితాల్లో తులసీశ్రీరెడ్డికి 20వేలు, నిరంజనికి 16వేలు, నిహారికు 7వేలు, గుణసాత్విక్‌లకు 7వేల రూపాయలను అందించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడంతో పాఠశాలకు, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మంచి పేరును తెచ్చిపెట్టడం శుభపరిణామమన్నారు. ఇక్కడ పనిచేసి వేరే ప్రాంతాలకు బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులు మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు మోహన్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, మహేంద్ర, దేగా శ్రీనివాసులు , అరుణకుమారి, సావిత్రి,వై.మాల్యాద్రి, అబ్జల్, డి.శ్రీనివాసులు, ఎం.కోటేశ్వరరావ్, కె.మల్లిఖార్జున, తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష ద్వారా 5కోట్ల ధృవీకరణ పత్రాలు పంపిణీ



**ఆత్మకూరు, జులై19ప్రభాతవార్త:** ఆత్మకూరు మండలం మురుగళ్ళ సచివాలయ పరిధిలోని మురుగళ్ళలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.తొలుత మురుగళ్ళలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని, సచివాలయ భవనాలను ఆయన ప్రారంభించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలందరి సౌకర్యార్థంఏర్పాటు చేసిన సచివాలయం, రైతు భరోసాకేంద్రాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాల లబ్ధికరపత్రాలను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలోని 93సచివాలయాల్లో 65 సచివాలయాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. మురుగళ్ళ సచివాలయ పరిధిలో 18కోట్ల సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేశారని అందులో 14కోట్లు నిధులు సంక్షేమ పథకాల రూపంలో అందజేసి ప్రజల ఆర్థికాభివృద్ధికి సహకరించారన్నారు. ముఖ్యమంత్రి పాలనలో రాష్ట్రంలో పేదరికం తగ్గుముఖం పట్టిందన్నారు. 2016లో 11.77శాతం ఉన్న పేదరికం రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా 6.05శాతంకు చేరిందన్నారు. ఇంతటి సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధిపనులు నిర్వహిస్తున్న వైసిపి ప్రభుత్వం రానున్న 2024ఎన్నికల్లో 175కు 175స్థానాల్లో తప్పక విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## వేమిరెడ్డి సోదరులను పరామర్శించిన ప్రముఖులు



**నెల్లూరు, జులై19 ప్రభాతవార్త-విద్య** నారాయణ విద్యాసంస్థల జిఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు వేమిరెడ్డి పఠాబిరామిరెడ్డిల మాతృమూర్తి వేమిరెడ్డి వనజమ్మ ఇటీవల పరమపదించిన సందర్భంగా బుధవారం పలువురు ప్రముఖులు వారిని నెల్లూరు నగరంలోని వేమిరెడ్డి సోదరుల నివాసంలో కలిసి వారిని పరామర్శించి వారి ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేశారు. మేమిరెడ్డి వనజమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వేమిరెడ్డి సోదరులను పరామర్శించి, ధైర్యం చెప్పిన వారిలో మాజీ కేంద్ర మంత్రి పనబాకలక్ష్మీ, వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, తెలుగుదేశం నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ చెంచలబాబు యాదవ్, ఆనం రంగమమూర్‌రెడ్డి, విద్యాసంస్థల ఏజిఎం రవికుమార్, సిబ్బంది ఆదిశేష్య తదితరులు ఉన్నారు.

## గడపగడపకు మన ప్రభుత్వంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**అల్లూరు, జులై 19 ప్రభాతవార్త** అల్లూరు మండల పరిధిలోని మూర్తిరాజుసంఘం, శ్రీరామనగర్ కాలనీలలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చేపట్టారు. ఇంటింటికి వెళ్లి నవరత్న పథకాల బుక్‌లెట్‌ని అందజేసి ప్రభుత్వం అందిస్తున్న పథకాల తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమానికి పెద్దపీట వేసి పేద, మధ్యతరగతి ప్రజలకు నవరత్న పథకాల ద్వారా ఎన్నో కుటుంబాలకు లబ్దిచేకూరిందని ఇది ఒక్క జగన్మోహన్‌రెడ్డి వల్లే సాధ్యమైందన్నారు. జరగనున్న ఎన్నికలలో జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని స్థానిక ప్రజలకు తెలియజేశారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందకుండా వుంటే వాలంటీర్లు ద్వారా పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ దండా కృష్ణారెడ్డి, ఎంపిపి దర్శిగుంట శశిరేఖ, వైసిపి సీనియర్ నాయకులు నీలం సాయికుమార్, ఊటు శ్రీకాంత్‌రెడ్డి, ఇండ్ల సుబ్బయ్య, బీద రమేష్, మునిరాజా, మేడా శ్రీనివాసులరెడ్డి, ఉస్మాన్ షరీఫ్, బత్తల సుధాకర్, చాగంటి ప్రభాకర్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెనుశిల లక్ష్మీనరసింహుని అన్నదానానికి రూ.2 లక్షల విరాళం




**పెంచలకోన(రాపూరు), జూలై19ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారి నిత్యఅన్నదానానికి బుదవారంరూ.2లక్షల విరాళాన్ని స్వామి వారి భక్తులు ఆందజేశారు.యూ.ఎస్.ఎ వాస్తవ్యులు రేబాల గోపాలకృష్ణా రెడ్డి, ప్రమీలాదంపతులు ఈ విరాళాన్ని స్వామి వారి అన్నదానానికి సంబందించి అందజేశారు. ముందుగా స్వామి వారిని దర్శించుకున్నవారు అనంతరం ఆలయ అర్చక స్వాములు, ఆలయ సిబ్బంది చేతికి రూ.2లక్షల విరాళానికి సంబందించిన చెక్కును అంద జేశారు.స్వామి వారి అన్నదానానికి విరాళం అందజేసిన స్వామి వారి భక్తులకు స్వామి వారి తీర్ధప్రసాదాలను,చిత్రపఠాన్ని ఆందజేశారు.

## భూముల రీసర్వే పక్కాగా నిర్వహించండి



**కోటూరుపాడు(రాపూరు), జూలై19ప్రభాతవార్త** జగనన్న భూముల రీ సర్వేను పక్కాగా నిర్వహించాలని నెల్లూరు ఆర్డీఓ మలోలా కోరారు. రాపూరు మండలంలోనియంవిపురం పంచాయితీలోని నాయినపల్లి, సిద్దవరం పంచాయితీలోని కోటూరుపాడు గ్రామాలలో జరుగుతున్నజగనన్న భూముల రీసర్వే కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి సర్వే చేస్తున్న తీరును గమనించి సంబందింతసర్వేయర్‌తో మాట్లాడారు. సర్వే సమయంలో భూములకు సంబందించిన వివరాలు పక్కాగా సేకరించాలని, ఆ భూములలోవివాదాలు వుంటే వాటీని తెలుసుకోని పరిష్కారం చూపాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.ఈయన వెంట తహశిల్దార్ వై.సుభాషిణీ, సర్వేయర్‌లు, గ్రామ రెవెన్యూ అధికారులు తదితరులున్నారు.

## పోటేళ్లవాగు ఆక్రమణలో మంత్రి కాకాణి హస్తం



**నెలూ ్లరు, జులై19 ప్రభాతవార్త-విద్య** సర్వేపల్లి నియోజకవర్గంలోని పొట్టేళ్లవాగు వద్ద మంత్రి కాకాణి పేరుతో ఏర్పాటుచేసిన లేఅవుట్‌లో వాగును ఆక్రమించారని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ ఆరోపించారు. బుధవారం నగరంలోని స్థానిక దర్గామిట్టలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సర్వేపలి ్ల నియోజకవర్గం, శ్రామిక్ నగర్ పొట్టేళ్లవాగు దగ్గర సుమారు ఆరు ఎకరాల్లో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేరుతో నూతనంగా లేఅవుట్ ను ఏర్పాటుచేశారన్నారు. ఇందులో కేవలం మూడు ఎకరాలభూమికి మాత్రేమ రికార్డు ఉండగా మిగిలిన మూడు ఎకరాల భూమి పొట్టేళ్లవాగు చెందిన అసైన్డ్ భూమిని ఆక్రమించా రన్నారు.ఈ భూముల ఆక్రమణలో మంత్రి హస్తం ఉందని స్పష్టంచేశారు. ఎన్నో ఎకరాల పంటలకు నీరు అందిసుతన్న ఈ వాగు ఆక్రమణకు గురికావటం విచారకరమన్నారు. తాము గుర్తించిన ఈ ఒక్క లేఅవుట్‌లోనే మూడు ఎకరాల భూమి అన్యాక్రాంతం అయితే ఈ వైకాపా పాలనలో గత నాలుగేళ్లలో ఎన్ని లేఅవుట్‌లలో ప్రభుత్వ భూములు ఎన్ని అన్యాక్రతమైయ్యాయో అర్థమౌతుందన్నారు. వెంటనే అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కరోనా సమయంలో కనిపించని చంద్రబాబు, పవన్ కళ్యాణ్



**ఇందుకూరుపేట, జూలై 19, ప్రభాతవార్త** అత్యంత క్లిష్టమైన కరోనా సమయంతో పాటు ఈ నాలుగు సంవత్సరాల కాలం లో కనిపించని చంద్రబాబు, జనసేన నేత పవన్ కళ్యాణ్ 2024 పార్లమెంటు శాసనసభ ఎన్నికలు సమీపిస్తుండటంతో ఇప్పుడు ప్రత్యక్షమయ్యారని కోవూరు ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఎద్దేవ చేశారు. బుధవారం రావూరు గ్రా మంలో స్థానిక సర్పంచ్ ఉడుత వెంకట శేషయ్య ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాలను వివరించి బుక్‌లెట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటి వరకు 75 సచివాలయాల ద్వారా 860904 గృహాలు సందర్శించి సంక్షేమ పథకాల వివరాలను అందించినట్లు తెలిపారు. రాజకీయ లబ్ది కోసం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని వైకాపా పార్టీని అసభ్య పదజాలంతో దూషిస్తున్నారని ఆరోపించారు. ఎవరు ఏకమైనప్పటికి రానున్న ఎన్నికల్లో తిరిగి వైకాపా పార్టీ అధికారంలోకి రావడం తధ్యమని ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం పీఠం ఎక్కడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయకుమార్, వైసీపీ కన్వీనర్ మావులూరు శ్రీనివాసులురెడ్డి, స్థానిక నేతలు వైకాపా కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## వంగలపూడి అనితపై వచ్చిన అసభ్యకర వార్తను తీవ్రంగా ఖండిస్తున్నాం



**కందుకూరు, జూలై19, ప్రభాతవార్త** తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు, పాయకరావుపేట మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనితపై సోమవారం ఓ దినపత్రికలో వచ్చిన అసభ్యకర వార్తను ఖండిస్తున్నట్లు కందుకూరు నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు దివి సౌభాగ్య ఒక ప్రకటనలో తెలిపారు.మంగళవారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ వంగలపూడి అనిత టిడిపిలో క్రియాశీలకంగా పనిచేస్తూ,వైయస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ఆడబిడ్డలకు ఏ ప్రాంతంలో అన్యాయం జరిగినా వారికి,వారి కుటుంబానికి అండగా నిలబడుతూ జగన్ ప్రభుత్వంపై పోరాటం చేస్తుంటే చూస్తూ ఓర్వలేని వైసీపీ నాయకులు దిగజారి ప్రవర్తించిన తీరు దారుణమన్నారు. వైసీపీలో ఉన్న మహిళలపై ఎటువంటి సంఘటన జరిగినా ఖండిస్తామన్నారు. ఈ సమావేశంలో నెల్లూరు పార్లమెంట్ తెలుగు మహిళా అధికార ప్రతినిధి బత్తిన ఆదెమ్మ,కల్లూరి శైలజ,కంసాని మయూరి,ఎండ్లూరి ఎస్తేరమ్మ,అత్తంటి శ్రీలక్ష్మీ,రావి సరిత,ముప్పరాజు హారిక,తొట్టెంపూడి అశ్విని తదితరులు పాల్గొన్నారు.